మరపురాని
పాత కథ

# సెక్సిగి


## వడ్డెర చండీదాస్

'గురూ గురూ కాస్తాగ్గురూ' అని కోట్రెడ్డి కాగ్గోల చేస్తూ గిలగిల్లాడిపోతే స్కూటర్ ఇంజన్ ఆపి–

కోట్రెడ్డి వొక్కందుకు తప్ప మరెందుకూ అలా గిలగిల్లాడిపోడు. చేతిలోని ఐస్‌ఫ్రూట్ లాగేసుకుంటూంటే చిన్నపిల్లాడు గిలగిల్లాడినట్లు గిజగిజలాడిపోతాడు. వాడి దృష్టిలో ఆడది పడినప్పుడు అలా అని కోట్రెడ్డిని మరోలా అనుకోకూడదు. రైలు ప్లాట్ఫారాల మీదా, సాయంవేళ షాపింగ్ సెంటర్లోనూ, ఆడపిల్లల కాలేజీగేట్ల ముందరా, సిని



'హిమజ్వాల' లాంటి
వడ్డెర చండీదాస్
ఆంధ్రజ్యోతి పాత
సంచికల్లో
రగిలించిన
అనుక్షణిక
క్షణ క్షణిక కథ




మాహాళ్ళ దగ్గరా చిత్తకార్తి కుక్కల్లా తిరిగే వాళ్ళంటే కోట్రెడ్డికి పరమ అసహ్యం. ఆడవాళ్ళని అందుగురించి అంచనా వెయ్యడం, ఆ మీదట తన అంచనా ఎంతవరకూ కరక్టో తెలుసుకోవడమూ అతనికి సరదా ఎప్పుడన్నా బాగా అవసరంగా అనిపిస్తే పదో పరకో పారేసి కంపెనీగుంటతో తీర్చేసుకుంటాడు.

కోట్రెడ్డి నరసరావుపేట హైస్కూలు చదువుకి ముందు మా వూళ్ళో వీధిబడి దగ్గర్నుంచి తెలుసు. ఒకే వీధి నాకు వేలు విడిచిన మేనమామ కొడుకు వరస ఇంటర్లో మార్కులు రాక వాడు బియ్యేలోనూ, సీటొచ్చి నేను మెడిసిన్‌లోనూ చేరిపోయాం. ఇద్దరం గుంటూర్లోనే అవడటం వల్ల ఎప్పుడూ కలిసే గడిపేవాళ్ళం. లలితకళలూ, సాహిత్యమూ లాంటి ఆసక్తు లొదులుకోకుండానే జరనల్ మెడిసినూ, సైకో పేథాలజీలు చదివి ప్రభుత్వ డాక్టర్‌గా చేరి అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాను. రెండేళ్ళు సికింద్రాబాద్ గాంధీలోనూ, మూడేళ్ళు తిరుపతి రూయాలోనూ పని చేశాను.

ఈ కేజీహెచ్ కొచ్చిన ఈ రెండేళ్ళ నుంచి వీడితో మళ్ళీ సాంగత్యం, వీడు బియల్ మిడికా. ఈ విశాఖలో తెలిసిన పెద్దలాయరు దగ్గర అప్రెంటిసుగా చేరి రెండేళ్ళకే సొంత ప్రాక్టీసు పెట్టి బాగా వుంజుకున్నాడు. మరీ డబ్బు మనిషి కానందునా, బీద కేసులూ సానిపాపల కేసులూ తీసుకోవడం వల్లా ఐదేళ్ళలోనే బాగా పేరొచ్చింది. పెళ్ళీ పెటాకులూ లేవు. వీడికి పైనాకిందా అన్నలూ తమ్ముళ్ళూ, అక్కలూ చెల్లెళ్ళూ వున్నందున అమ్మా నాన్నలు కొన్నాళ్ళు చెప్పి వీడి పెళ్ళి విషయం వొదిలేశారు

'ఆ అమ్మాయేరా–' అంటున్నాడు.

తలపక్కకి తిప్పి చూశాను.

బేలూరు శిల్పయక్షిణిలో కేబరే డ్యాన్సర్ని సంలీనం చేసి కాశ్మీర్సిల్కు చీరా బ్లౌజూ అత్యధునాతనంగా కడితే. గాలికి నేలవాలివ పవిటను అమాంతం తీసి కప్పకుంటే నంగనాచిలా అనుకుంటారేమోననీ, అలాగే వొదిలేస్తే బరితెగించినదాన్లా అనుకుంటారేమోనని అనుకునే సందిగ్ధ ముగ్ధసుందరిలా వుంది.

చివరికి అరవిచ్చిన కనకాంబరం పువ్వులా వున్న ఆమె బొడ్డులో చిక్కుకుపోయిన నా చూపును గుంజుకుని కోట్రెడ్డి వైపు తిరిగాను.

చెప్ప అన్నట్లుగా కనురెప్పలు కదుపుతూ చూశాడు.

పొట్టీ పొడవూ లావూ సన్నమూ కాదు బొద్దుగా వుంది. బుట్టబొమ్మగానీ జ్వరపడిలేస్తే ఇలా వుంటుంది. జుట్టులో ముంగురుల్లో కనుబొమలో చనుకట్టులో ప్రత్యేకమైన అందం వున్నందువల్లనే కాక యెందుకో ఆ రూపం ఎంతో అందంగా, పసందుగా వుంది. ఆర్క్ వెల్డింగ్‌కి జీవకళ కూడా వుంటే, ఆ కళ్ళలోని మెరువులా వుంటుంది. సెక్సీగా వుంది. కట్టులో బొట్టులో తీరులో కాక అంతర్లీనంగా అందాన్ని సెక్సీంచిన అందమైన సెక్సీతనవు అందం – యెక్సోటీకి బ్యూటీ, పెడక్టివ్ మాగ్నెటిజం లాంటి ఆకర్షణ. చలిచలిగా చుట్టేసే బిగిలాగే కార్తీకవు సొగసు వెన్నెలలా, సెగసెగగా గుచ్చుకుని కాల్చే బస్సు అద్దంలోంచి వుదయవు మాఘ సూర్యకాంతిలా, హాయిగా అనిపించే తీవులాంటి ఆకర్షణ. ఆ ఆకర్షణ పరిధి సుడిగుండం లాంటిది. ఆ ఆకర్షణ పరిధిలో పడితే మరి అంతే సంగతులు.

కోపమొచ్చినప్పుడు యెదుటి వ్యక్తిని అదుపులో పెట్టగల శక్తి ఆకర్షణలోని మరో ప్రత్యేకత. లేనప్పుడు ఎంతో హుందాగా, సాదాగా, సాఫీగా, సౌమ్యంగా, ఆత్మీయంగా అనిపిస్తుంది.

ఆ బిగిసడలని అవయవాల అవురూపం, ఇంకా కనకపోతే పదేళ్ళదాకానూ, కనివుంటే ఎప్పటికీ అవురూపం అవదు.

యెవరో వయసుమళ్ళినావిడతో చిన్నగా మాట్లాడుతూ చిర్నవ్వింది. నవ్వులో యెంతో స్వచ్ఛత.

ఈమె గురించే కొన్నేళ్ళుగా కోట్రెడ్డి నన్ను బోరుతున్నాడు. ఈయె విషయంలో వాడేదో 'ఇది'లో పడ్డాడేమోనని నా అనుమానం. 'వొరే కోటిగా నీ వొంటికీ, మనసుకీ అలవాటులేని వ్యవహారం–' అని చెప్పబోయాను. 'ఛా, అదేం లేదురా' అని అన్నాడుగానీ నాకెందుకో సందేహం గానే వుంది. వీడి అకడెమిక్ ఇంటరెస్ట్ లాంటి జరనల్ క్యూరియాసిటీ సరదాని మించిన పర్సనల్ అటాచ్‌మెంట్ అని అనిపించింది. ఐతే, వాడేమీ కళ్ళు మూసుకుని కాని పని చెయ్యడనే నమ్మకమూ నాకుంది.

వోరోజొచ్చి "నాకు మాలతి రోజూ కల్లోకొస్తొందిరా" అన్నాడు.

మాలతి ఆ బేలూరు శిల్పయక్షిణి పేరు.

"నీ వుణ్యం, నీలాంటి వాళ్ళని నమ్ము

కుని బతుకుతున్న ఈ విశాఖ సాని పాపలకి అన్యాయం చెయ్యకురోయ్. కావాలంటే రేపు ఆస్పత్రికిరా. ఎలక్ట్రిక్‌షాక్ థెరపీ ఇస్తాను అవసరం ఐతే' అని నవ్వాను.

ఆమె గురించి చాలా భోగట్టా సేకరించాడు. ఆమెది ఏలూరట తండ్రి బాగా ఆస్తి, రాజకీయప్పలుకుడబడీ వుందిట. పాతికేళ్ళ వయసు టీనేజ్‌లోనే పెళ్ళయింది. పెళ్ళికి ముందు పక్క చూవు, పెళ్ళయాక పైచూవు లేవట. ఏ వుమన్ ఆఫ్ నో అఫెయిర్స్ చాలా అన్యోన్యమైన దాంపత్యమట. పెళ్ళినాటికి ఇంటర్ చదివుండాలి. భర్త నెల్లూరులో వుద్యోగం చేస్తున్నప్పుడు కాలేజీలో బియ్యే చదివిందట. ఇంట్లో యేం తోచక ఇక్కడికి బదిలీ ఐయేణ్ణార్తం. యూనివర్సిటీలో ఎం.ఏ. చదువుతోందిట. ఆమె చదువుకోకూడదన్నట్లుగా 'ఆమెకిప్పుడు చదువు దేనికి చెప్పే' అని కోట్రెడ్డి అంటే "పెళ్ళయిన ఆడపిల్లలూ, పెళ్ళి కాని ఆడపిల్లలూ అంతకంటే పెద్దవాళ్ళే చదువుకుంటూంటే తనెందుకు చదువుకోకూడదు?' ' అన్నాను. 'అంతి

దిగా అనిపించే యువతి కనిపిస్తొంటే కుర్రాళ్ళకి నిగ్రహించుకోలేక చచ్చేవాళ్ళై పోదూ!' అన్నాడు. 'వాళ్ళు చూడటం నీకు జెలసీ అని చెప్పరాదూ' అన్నాను. 'మనలో మనమాట ఆ మొగుణ్ణి చూస్తే నాకు చెడ జెలసి అనుకో అట్లాంటి భార్య దొరకడం నిజంగా అదృష్టమనుకో అన్నాడు.

కలిసిన ప్రతిసారీ, ఆ ఏలూరు కల్ప

## ముస్సోలినీ కారు

ఈమధ్య లండన్‌లో, నల్లగా నిగనిగలాడే ఓ ఖరీదైన అందాల కారు వేలం పాటలో 3 లక్షల డెబ్బైవేల 8 వందల డాలర్లకు అమ్ముడుపోయింది! ఆ కారును ఎవరో అజ్ఞాతవ్యక్తి టెలిఫోన్లో పాడుకున్నాడు! అది అంత ఖరీదు పలకడంలో ఓ చిన్నకథ వుంది! 2వ ప్రపంచ యుద్ధానికి ముందు హిట్లర్, ఇటలీ నియంత ముస్సోలినీతోపాటు ఈ కార్లో ఇటలీలో పర్యటించాడు – 1938 సంవత్సరం మే నెలలో. హిట్లర్ రాకను పురస్కరించుకుని ముస్సోలినీ కారును ప్రత్యేకంగా తయారుచేయించాడు. దీనిపై నాజీ ప్రభుత్వం, ఇటాలియన్ ప్రభుత్వం గుర్తులు కూడా ప్రముఖంగా ముద్రించబడ్డాయి!

సెక్సీణి గురించి నన్ను వూదరగొట్టిగాని వదలడు.

వో కేస్ హిస్టరీ స్టడీ చేస్తున్నాను.

కోట్రెడ్డి, సుడిగాలిలా వొచ్చిపడి ఆదివారం సాయంత్రం ఇక్కడున్నావేంరా ఇంటికెళ్తే క్లినిక్‌కి వెళ్ళావని చెప్పారు అన్నాడు.

నేనేదో అనేలోగానే "సీతో సినిమా ప్రోగ్రాం అనుకుని వొచ్చాను లేలే అన్నాడు.

ఈవూట వో స్పెషల్ అపాయింట్‌మెంట్ ఇచ్చా నొకతనికి అన్నాను.

"స్పెషల్ లేదూ గిషలూలేదు ఈ కేసులు ఎప్పుడూ తగలడేవేగా" అన్నాడు.

"కోర్టులంటే వాయిదా వెయ్యొచ్చుగానీ ఆస్పత్రులు వాయిదా వేస్తే వ్యాధులు వూరుకోవు"

'ఇది హాస్పిటల్ డ్యూటీకాదు. కన్నట్లింగ్ వోన్లీ పదపద అరవిడీ ఆలూ కూరతో తిందాం హేమమాలిని' అని హడావిడి చేస్తూంటే.

"చెప్పేది వినరా స్పెషల్ అపాయింట్‌మెంట్ అనడంలేదూ? చాలా ఇంటరెస్టింగ్ కేస్. నువ్వూ వుండుపోని లోన. ఆ నీ భార్య ససేమిరా దేనికీ ఒప్పుకోదట. అసలాధ్యాసే లేదట ఆమెకి తను బలవంతంగా చేస్తే బిగదీసుకునుండిపోతుందట. కనీసం స్పర్శించడం కౌగిలించుకోట యేదీ చెయ్యదట. గిల్ట్ కాంప్లెక్సూ కాదు ఇన్ హేబిటెడూ కాదు ఆ విషయాలు ఎంతో ఫ్రీగా మాట్లాడుతుందిట. సందర్భం వస్తే పోనీ అన్యమనస్కమా అంటే అదీ కాదట. శారీరక లోపమూ లేదట అదీ సమస్య. ఆమె నొకసారి చూసి పరీక్షించాలి తీసుకురమ్మాను"

'ఐతే నీ దగ్గరికి దేనికి డబ్బు, టైమూ, శ్రమా అన్నీ వృధా అవటాని క్కాకపోతే. పాపం, అతన్ని సహించలేక నీకేం తెలవదు నే చెప్తున్నా విను దాన్ని దిలేసి లక్షణంగా మరో పెళ్ళి చేసుకొని హాయిగా వుండమని చెప్ప కానీ అట్లాంటి జిడ్డు ముండలు ఒకపట్టాన వొదలరు. పాతివ్రత్య పీనుగులై నా దగ్గరికి పంపు, అట్లాంటి సరుకునెలా వొదిలించుకోవాలో నే చేప్తా. పెళ్ళాం అట్లాంటి రాచ్చిప్ప ఐతే అనే భయానికేగా నే పెళ్ళిచేసుకోంది. ఎప్పటికైనా చేసుకుంటే పదేళ్ళాగి మీ పెద్దమ్మాయి పెద్దదవగానే చేసేసుకుని నీకు అల్లుణ్ణవుతాన్లేరా' అని లేచాడు నవ్వుతూ.

"కాస్సేవు వుండి, ఈ కేసు చూసి పోకూడదూ? అన్నాను.

"అట్లాంటి అంట్లముండనా' అంటూ వెళ్ళిపోయాడు.

నేను మళ్ళీ ఇందాక చూస్తున్న కేస్ హిస్టరీ తెరిచాను.

అరగంట గడిచింది. ఆరున్నర బెల్ మోగింది రమ్మన్నాను. గుమ్మంలోంచి అతను లోనికి అడుగులు వేశాడు.

అతని ప్రక్కన–

నమ్మలేనట్లుగా మళ్ళీమళ్ళీ చూశాను మాలతి!

